నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం | జనవరి 06, 2024 | www.navatelangana.com

స్థానిక సమస్యలున్నా దరఖాస్తు చేయండి

- ఎంపీడీవో పర్బన్న

నవతెలంగాణ-బోధన్


మాట్లాడుతున్న ఎంపీడీవో

బోధన మండలం రాంపూర్, బండరుపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో బోధన్ ఎంపిడిఓ పర్బన్న పాల్గొని ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈ గ్రామ సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవడమే కాకుండా స్థానిక సమస్యలపై ప్రజలు అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏ.ఈ అనిల్, మండల ఆర్ ఐ ప్రభాకర్, ఏపిఎం గంగారం, సర్పంచ్ ఉమా సుదర్శన్, ఉప సర్పంచ్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు. బండారుపల్లి గ్రామంలో అధికారులతో పాటు సర్పంచ్ చంద్రకళ గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మంత్రి జూపల్లి పర్యటన

నవతెలంగాణ-నిజామాబాద్

రాష్ట్ర మధ్య నిషేధ, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖామాత్యులు జూపల్లి కృష్ణ రావు శనివారం కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొననున్నారు. మంత్రి శనివారం ఉదయం 9. 30 గంటలకు జగన్నాథపల్లి చేరుకొని కౌలాస్ కోట ను సందర్శిస్తారు. అనంతరం పదిన్నర గంటలకు పిట్లం మండలంలోని కుర్తిలో జరిగే ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నిజామాబాద్ మండలం కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరిగే ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొనున్నారు. అనంతరం మధ్యాన్నం 2 గంటలకు బాన్సువాడ చేరుకుంటారు.

దరఖాస్తుకు నేడే ఆఖరు

- గ్యారెంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణకు నేటితో ముగియనున్న గడువు
- ఇప్పటి వరకు నిజామాబాద్‌లో 4,30192, కామారెడ్డిలో 2,56,472 దరఖాస్తులు
- దరఖాస్తు గడువు పొడగించేనా..?
- ఆన్‌లైన్ ఎంట్రీ కోసం సిబ్బందికి శిక్షణ

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్/బోధన్


దరఖాస్తులు స్వీకరిస్తున్న సిబ్బంది


దరఖాస్తుల కోసం పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు

ఆరు గ్యారెంటీ పథకాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ప్రభుత్వం ఏర్పాటు కాగానే వాటిలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద వైద్య సాయం పరిమితిని రూ.10 లక్షలకు పెంచింది. మిగతా గ్యారెంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ గత డిసెంబర్ 28వ తేదీ నుంచి శ్రీకారం చుట్టింది. దరఖాస్తుల స్వీకరణ గడువు నేటితో ముగియనుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 6,80232 కుటుంబాలను గుర్తించగా.. ఇప్పటి వరకు 6,86,662 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. నేడు ఒక్క రోజు మాత్రమే సమయం ఉండటంతో గడవు పొడగిస్తారా లేదా అన్నది తేలాల్సింది ఉంది.

గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తుల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత డిసెంబర్ 28వ తేదీ నుంచి కొనసాగుతుంది. చెదురుముదురు ఘటనల మినహా.. దరఖాస్తుల స్వీకరణ సాఫీగా కొనసాగుతోంది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 526 గ్రామా పంచాయతీలు, మూడు మునిసిపాలిటీలలోని 80 వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతోంది. జిల్లాలో వ్యాప్తంగా 405049 కుటుంబాలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. కాగా శుక్రవారం 27,999 దరఖాస్తులు రాగా.. ఇప్పటి వరకు మొత్తం 4,30,192 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు.

ఇక కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 530 గ్రామ పంచాయతీలతో పాటు మున్సిపల్ కేంద్రాల పరిధిలో మొత్తం 2,75,183 కుటుంబాలకు గాను శుక్రవారం 41,134 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 2,56,472 దరఖాస్తులు వచ్చాయి.

ప్రజా పాలన గ్రామసభలలో ప్రజలు భారీగా దరఖాస్తులు సమర్పించారు. కొంతమంది ఉపాధి కోసం పట్టణాల వలస వెళ్లిన వారి సైతం తరలివచ్చి దరఖాస్తు సమర్పించారు. ఓ గ్రామంలో విదేశాలకు ఉద్యోగులకై వెళ్లిన పలువురు సొంత గ్రామానికి వచ్చి ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించింది. అలాగే గృహ జ్యోతి ద్వారా కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తామని ప్రకటించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి స్థలం, ఐదు లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. రైతు భరోసా పథకంలో రైతులకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం, కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. చేయూత పథకం ద్వారా పింఛన్ దారులకు 4000 రూపాయలు, రాజీవ్ ఆరోగ్య భీమా ద్వారా 10 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దాంతో గ్రామాలలో, పట్టణాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు దరఖాస్తుల సమర్పించారు. ప్రజల అవసరాన్ని ఆసరాగా తీసుకున్న బోధన్ పట్టణంలోని పలు జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు దరఖాస్తులను విచ్చలవిడిగా విక్రయించారు. నిరక్షరాస్యులు, అవగాహన లేనివారు జిరాక్స్ సెంటర్లలో ఆన్‌లైన్ కేంద్రాలలో డబ్బులు వెచ్చించి దరఖాస్తు ఫారాలను కొనుగోలు చేయడానికి వెళ్లడంతో బోధన్ పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు కిటకిటలాడాయి. ప్రభుత్వం దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందిస్తామని ప్రకటించిన జనం కొనుగోళ్ళు చేయడం గమనార్హం. అలాగే ప్రభుత్వం కుటుంబాలకు సరిపడా దరఖాస్తు ఫారాలను అందించిన సరిపోకపోవడంతో కొన్ని చోట్ల అధికారులు సైతం జిరాక్స్ సెంటర్లను ఆశ్రయించారు.

స్థానిక సమస్యలపై సైతం..

దరఖాస్తుల స్వీకరణ తొలి రోజు నుంచి పెద్దఎత్తున దరఖాస్తులు వచ్చాయి. పలుచోట్ల దరఖాస్తు ఫారాలను ఇంటింటికీ పంపిణీ చేయగా మరికొన్ని చోట్ల సెంటర్‌ల వద్ద వివరాలు నమోదు చేసుకొని ఫాంలు అందజేశారు. 7 రోజులకు గాను... దరఖాస్తులు అందాయి. దరఖాస్తుల స్వీకరణ ఆటంకాలు లేకుండా కొనసాగింది. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. దరఖాస్తుల స్వీకరణకు సంబంధించి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందజేశారు. దరఖాస్తుల స్వీకరణ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు అనంతరం మధ్యాహ్నం 3-5 గంటల వరకు కొనసాగింది. కొత్త రేషన్ కార్డుల కోసం సైతం దరఖాస్తులను స్వీకరించారు. వీటితో పాటు స్థానికంగా నెలకొన్న సమస్యలపై సైతం దరఖాస్తులు ఇవ్వాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించడంతో పెద్దఎత్తున వచ్చాయి. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 8,818 వచ్చినట్టు అధికారులు తెలిపారు.

ఆన్‌లైన్‌లో నమోదుపై సిబ్బందికి శిక్షణ

దరఖాస్తుల స్వీకరణ ముగిసిన అనంతరం వాటి వివరాలను నమోదు చేసేందుకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు సమాచారం. నాలుగు రోజుల పాటు శిక్షణ అనంతరం దరఖాస్తుల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు.

ఇంటర్‌తో సాఫ్ట్‌వేర్ జాబ్

- హెచ్‌సీఎల్ టెక్‌బీ ఆధ్వర్యంలో 9, 20 తేదీల్లో ఉద్యోగ మేళా

నవతెలంగాణ-కామారెడ్డి

ఇంటర్ చేసిన వారికి ట్రైనింగ్ ఇచ్చి సాఫ్ట్‌వేర్ జాబ్ పొందే అవకాశం కల్పిస్తున్నట్టు జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి షేక్ సలాం శుక్రవారం తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, ఎంఈసీ గ్రూప్ విద్యార్థులు 2022-23, 2024లో ఇంటర్ పూర్తి చేసుకోనున్న వారికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్ బి ప్రోగ్రాం కోసం మొదటి విడతగా ఈ నెల 9వ తేదీనా ఉదయం 9 గంటలకు కామారెడ్డి డిగ్రీ కాలేజీలో, బాన్సువాడలో రెండుచోట్ల ఉద్యోగ మేళ నిర్వహించనున్నట్టు తెలిపారు. అదే విధంగా రెండో విడతగా 20వ తేదీనా ఉదయం 9 గంటలకు రెండు చోట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల- బిచ్కుంద లో , ప్రభుత్వ జూనియర్ కళాశాల కళాశాల-ఎల్లారెడ్డిలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి . షేక్ సలాం తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలలలో 2022/23, 2024 లో పూర్తి చేసుకోబోతున్న ఎంపీసీ, ఎంఇసిలో 75 శాతం ఓవరాల్ గాను, మ్యాథ్స్‌లో 60 శాతం మార్కులు పొందిన విద్యార్థులు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు హెచ్‌సిఎల్ ప్రతినిధి 94935 53821, 8074065803 సంప్రదించాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి


మాట్లాడుతున్న కలెక్టర్

కామారెడ్డి జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒకరు కషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరు వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కె.జి. వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి ప్రక్కల ఉన్న గ్రామాలలో పోలిసు కళా బందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలిసు అధికారులకు సూచించారు. ఫస్ట్ రెస్పాండర్ గా ఉండేందుకు జాతీయ రహదారుల ప్రక్కన ఉండే పెట్రోల్ బంకులు , డాబాలలో పనిచేసే వారికి, యువతకు, ప్రథమ చికిత్సవ, సి.పి.ఆర్. పై అవగాహన కలిగించాలన్నారు. జిల్లా పరిధీలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపవద్దని సూచించారు. అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవలసిందిగా రవాణా శాఖాదికిరికి సూచించారు.

ఈ సమావేశంలో జాతీయ ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.ఎస్.రావ్, డిఎస్పీ ప్రకాష్, ఆర్ అండ్ బి డిప్యూటీ ఈ ఈ శ్రీనివాస్, ఆర్.టి.ఓ. వాణి , డిఎమ్ అండ్ హెచ్ ఓ లక్ష్మణ్ సింగ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈ ఈ మురళి, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఆవరణలో క్యాంటీన్ ప్రారంభం


నవతెలంగాణ-కామారెడ్డి


క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న శ్రీధర్

కామారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో కక్షిదారుల సౌకర్యార్థం క్యాంటీన్ శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అతిమాముల శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి కోర్టు పనిపై వచ్చేవారికి ఇబ్బందులు కలగకుండా క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కోర్టు ఆవరణలో క్యాంటీన్ ఏర్పాటు చేయడం వల్ల న్యాయవాదులకు, కక్షిదారులకు సౌకర్యంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బండారి సురేందర్ రెడ్డి, కోశాధికారి సూర్యప్రసాద్ , న్యాయవాదులు నరసింహారెడ్డి, ఎంఎ సలీం, వైద్య లక్ష్మణ్ రావు, వైద్య అమతరావ్, బత్తుల నారాయణ, ఎస్ శ్రీధర్, స్టీఫెన్ రాజు, సిహెచ్ నారాయణ, విఠల్ రావు, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలంలో అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి


కమిషనర్‌కు కౌన్సిలర్ ఫిర్యాదు

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు స్వప్నలోక్ వెంచర్‌లో మున్సిపల్ ఓపెన్ ప్లేస్‌లో అక్రమంగా నిర్మిస్తున్న సంఘ భవనాన్ని ఆపివేసి, నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని 11వ వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఓపెన్‌ప్లేస్‌లో మున్సిపల్ భూమి అని బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్‌కు చెందిన ఆ స్థలంలో క్రీడా మైదానం, ఉద్యానవనం, కమ్యూనిటీ హాల్, గుడి, బడి లాంటివి నిర్మించాలని అన్నారు. ఒక కులానికి చెందిన భవనాన్ని ఎలా నిర్మిస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి

వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికుల పిల్లల నుంచి విద్యార్థుల నుంచి ఉపకార వేతనాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ కార్మిక శాఖ మండలి కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటార్ రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక సంస్థలు, ఇతర ట్రస్టులలో పనిచేస్తున్న కార్మికుల పిల్లల నుండి 2022-23 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారికి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు సంబంధిత అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలు జిల్లా కేంద్రాలలోని సంబంధిత సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయంలో పొందవచ్చునని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను 15-2-2024లోపుగా సంబంధిత కార్మిక శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న లేక గడువు తర్వాత సమర్పించిన దరఖాస్తులు తిరస్కించబడతాయని ఆ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో పాసైన వారికి 1000 రూపాయలు, ఐటిఐలో పాస్ అయిన వారికి 1000 రూపాయలు, పాలిటెక్నిక్‌లో ఉత్తీర్ణమైన వారికి 1500, ఇంజనీరింగ్, మెడిసిన్, లా, బిఎస్సి అగ్రికల్చర్, బీఎస్సీ వెటర్నరీ, బిఎస్సి నర్సింగ్, బీఎస్సీ ఆర్టికల్చర్, బీసీఏ, ఎంసీఏ బీఫార్మసీ, ఎం ఫార్మసీ, బిబిఎ, ఎంబీఏ, డిప్లమా ఇన్ మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్, పీజీ డిప్లమా ఇన్ మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్లకు 2000 చొప్పున ఉపకార వేతనం అందిస్తామని ఆ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వారి తరగతి, కోర్సులలో మార్కుల శాతం ఆధారంగా ఎంపిక చేయబడతారని, ఎంపికైన అభ్యర్థులకు ఉపకార వేతనాలను సంబంధిత సహాయ కమిషనర్ మే డే నాటికి లబ్ధిదారుల బ్యాంకుల ఖాతాలో జమ చేస్తారని ఆ ప్రకటనలో తెలిపారు.

అవిశ్వాసం గట్టెక్కించేనా..?

- 18న ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం
- మాజీ ఎమ్మెల్యే చక్రం తిప్పేనా..?

నవతెలంగాణ-మద్నూర్



మద్నూర్ ఉమ్మడి మండల ఎంపీపీ వాగ్మారే లక్ష్మిబాయిపై అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధమైంది. పలువురు ఎంపీటీసీల ఫిర్యాదు మేరకు ఈ నెల 18న అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలని ఆర్డీవో నుంచి ఎంపీడీవోకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే రంగంలోకి దిగి భరోసా కల్పించి అవిశ్వాసం నుంచి గట్టెక్కిస్తారా అని బీఆర్ఎస్ నాయకులు ఎదురుచూస్తున్నాయి.

మద్నూర్ ఉమ్మడి మండలంలో 17 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడం జుక్కల్ నియోజకవర్గంలో హన్మంత్‌షిండే సైతం సీటు కోల్పోయారు. దీంతో సుమారు 10 మంది ఎంపీటీసీలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటికే ఎంపిపి మీద ఉన్న వ్యతిరేకతపై అవిశ్వాసం ప్రకటిస్తూ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 18వ తేదీనా అవిశ్వాస పరీక్ష పెట్టనున్నారు.

అసెంబ్లీ ఎన్నికల అనంతరం జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే జుక్కల్ నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి కార్యకర్తల సభలో కార్యకర్తలను ద్దేశించి మాట్లాడారు. అధికారం కోల్పోయామని అధైర్య పడవద్దని అండగా ఉంటానని, ఈగ సైతం వాలనివ్వకుండా భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో 18న ఎంపీపీ అవిశ్వాస సభ జరగనున్న దానిపట్ల జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే అవిశ్వాసం నెగ్గకుండా ఎలాంటి వ్యూహారచనలు రచిస్తారని ఉమ్మడి మండల వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రంగంలోకి దిగి ఎంపీటీసీలను తన వైపు మలుపుకుంటారా అనే చర్చ స్థానికంగా వ్యక్తమవుతుంది.

బీఆర్ఎస్ పార్టీకి మద్నూర్ మండల ప్రజాపరిషత్ అధ్యక్ష పదవి ఒక సవాల్‌గా మారింది. నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి హన్మంత్‌షిండే హాట్రిక్‌గా గెలిచి బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటింది. అలాంటి సత్తా ప్రభుత్వం మారగానే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరి ఎంపీపీ పదవికి ఎసరు పెట్టారు. ఎంపీటీసీలు పార్టీ మారడంతో అధ్యక్ష పదవి కోల్పోయే పరిస్థితి నెలకొంది. నియోజక వర్గంలో రానున్న రోజుల్లో ఒక మద్నూర్ మండలమే కాకుండా ఇతర మండలాల్లో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొనే విధంగా కనిపిస్తుంది. మద్నూర్లో ఎంపీపీ పదవి కోల్పోతే ఇతర మండలాల్లో కూడా అలాంటి విధానాలే జరిగే అవకాశాలు లేకపోలేదని ప్రజల్లో టాక్ వినబడుతుంది. అధికారమంటే ఇలా ఉంటుందనే దానికి మద్నూర్ ఎంపీపీ పదవికి జరిగే అవిశ్వాసమే నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

అర్హులకు సంక్షేమ ఫలాలందిస్తాం

- ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు
- కలెక్టర్‌తో కలిసి ప్రజాపాలన కార్యక్రమం పరిశీలన


ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలని కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. శుక్రవారం సదాశివనగర్ మండలం తిర్మన్‌పల్లి, గాంధారి మండలం గుర్జాల్ తండాలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో గత డిసెంబర్ 28 నుండి ఈ నెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టి అర్హులైన కుటుంబాల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నదని తెలిపారు. దరఖాస్తు ఫారాలను పూర్తి ఉచితంగా అందించడంతో పాటు వాటిని సక్రమంగా పూరించుటకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని, సిబ్బంది సహాయంతో ఏ పథకానికి లబ్ది అవసరమో ఆ విధంగా ఫారాలు పూరించి అందజేయాలన్నారు. ఎవ్వరు తప్పుడు సమాచారం ఇవ్వరాదని, పనిచేసే వ్యవస్థను బదనామ్ చేయరాదని కోరారు. ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వైద్య సాయం గ్యారంటీలను అమలు చేసిందని, త్వరలో అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ దీనివెంట రేషన్ కార్డు, ఆధార్ కార్డు జతపరిచార, ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారా అని ఆరా తీశారు. ప్రజల నుండి తీసుకుంటున్న దరఖాస్తులను రిజిస్టర్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలిస్తూ వచ్చిన దరఖాస్తులన్నింటిని తప్పులు లేకుండా పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ గురువారం వరకు జిల్లాలోని 489 గ్రామ, వార్డులలో సభలు నిర్వహించి లబ్ధిదారుల నుండి 2,28,516 దరఖాస్తులు స్వీకరించడంతో పాటు వివిధ పథకాలు/సమస్యలకు సంబంధించి మరో 8,818 దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశిలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలలో ఎంపిక చేసుకున్న పథకం పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ లక్ష్మి తహశీల్దార్ జానకి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

కేజ్‌వీల్ ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి

నవతెలంగాణ-నిజాంసాగర్


మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబీకులు

కేజ్‌వీల్ ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతిచెందారు. ఎస్ఐ రాజశేఖర్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్ అనే వ్యక్తి తన సొంత ట్రాక్టర్‌తో పొలంలో దమ్ము కొట్టేందుకు ఒక గుంటలో నుంచి మరో గుంటలోకి వెళ్లే క్రమంలో గట్టు ఎక్కించే సమయంలో ఇబ్బందులు పడ్డాడు. దీనిని గమనించిన అదే అదే గ్రామానికి చెందిన అనిల్ (24) అనే వ్యక్తి ట్రాక్టర్‌ను గట్టు ఎక్కింకే క్రమంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌పై ఉన్న అనిల్ తీవ్రగాయాలై మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ తగాదాలతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-రెంజల్


కృష్ణ మృతదేహం పంచనామా

కుటుంబ తగాదాలతో యువకుడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వీరన్నగుట్ట తండాకు చెందిన రత్నావత్ కృష్ణ (37) భార్యభర్తల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతుండడంతో భార్యను వదిలి హైదరాబాద్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య నంద ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడికి ఇద్దరు కుమారులున్నారు.

ప్రమాదవశాత్తు ఒకరు మృతి

నవతెలంగాణ-మోర్తాడ్


మృతిచెందిన మల్లేశ్

మండలం పాలెం సబ్‌స్టేషన్ వద్ద ప్రమాదవ శాత్తు కాలువలో పడి ఒకరు మృతి చెందినట్లు ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్ల మల్లేష్ (35) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి నీటి కాలువలో పడి మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టానికి తరలించినట్లు తెలిపారు.

దివ్యాంగుల పాఠశాల పరిశీలన

నవతెలంగాణ-రామారెడ్డి



మండల కేంద్రంలో శుక్రవారం దివ్యాంగుల పాఠశాలను జిల్లా సహిత విద్య సమన్వయకర్త శ్రీపతి, డిఆర్‌డిఏ పిడి బాబయ్య పరిశీలించారు. దివ్యాంగులకు అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. సదరం సర్టిఫికెట్లలో జరుగుతున్న చిన్నచిన్న పొరపాట్లతో, లబ్దిని కోల్పోతున్నారని ఉపాధ్యాయులు అధికారుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ప్రధాన ఉపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు రమేష్, సృజన, సిఆర్‌పి మహమ్మద్, సురేఖ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అజీముద్దీన్ తదితరులున్నారు.

నవతెలంగాణ 2
నవతెలంగాణ - సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
శనివారం | జనవరి 06, 2024 | www.navatelangana.com

గ్రూప్స్ ఫౌండేషన్ కోర్సుకు ఉచిత కోచింగ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

గ్రూప్- 1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత కోచింగ్ తరగతులు 01.02.2024 నుంచి టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ నిజామాబాద్‌లో ప్రారంభం కానున్నాయని టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ సి. హెచ్. వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన అర్హులైన 08.01.2024 నుంచి 20.01.2024 వరకు ఆన్లైన్ ఈఎస్ అభ్యర్థులు www.tsbcstudycircle.cgg.gov.inలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వార్షికాదాయం రూ.5లక్షల లోపు ఉండాలని అభ్యర్థుల ఎంపిక విధానం రిజర్వేషన్ డిగ్రీ పరీక్షలో వచ్చినమార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు. అమలులో ఉన్న నిబంధనల ప్రకారం స్టడీ మెటీరియల్ అందిస్తారని, మరిన్ని వివరాలకు ఫోన్.నం. 08462-241055 ను సంప్రదించాలని సూచించారు.

విద్యారంగ సమస్యలపై ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేస్తాం : ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేస్తామని ఎన్ఎస్‌యుఐ యూనివర్సిటీ అధ్యక్షులు కొమిర శ్రీ శైలం అన్నారు. శుక్రవారం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీలో ఉన్న నిధుల సమస్య, బోధన, బోధనేతర సిబ్బంది సమస్య, అవినీతి అక్రమాలపైన, ఇతర సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకొస్తే మేము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షుడు చౌదర్పల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిలు రాజేందర్, సాగర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ వీడీసీ కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన వీడీసీ కార్యవర్గం

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షులుగా కనుగుంట లింగం (ప్రభుత్వ రిటైర్డ్ టీచర్) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గడ్డం పెద్ద గంగారెడ్డి (సెక్రటరీ), కోశాధికారిగా కొమ్ముల సాయిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా గడ్డం నరేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కమ్మరి ఆనంద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు లింగం మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, అభివృద్ధికై తోడ్పాటు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రోళ్ల విజయ్, సెక్రటరీ అశోక్ రెడ్డి, ఆయా కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించండి

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎస్టీయూ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించండని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా క్యాలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని, వారి భవిష్యత్ కు మార్గదర్శకులుగా ఉండాలని, ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని అన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధర్మేంధర్, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ (వాసు) జిల్లా కార్యవర్గ సభ్యులు కాంతారావు, మహేశ్వర్, యాదగిరి, రవీందర్ గౌడ్, గంగా కిషన్ గిరిరాజ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, పవన్ కుమార్, సన ఉద్దీన్, హరికృష్ణ పాల్గొన్నారు.

బిఎల్‌పి నగర అధ్యక్షులుగా ఎం.అజయ్



నవతెలంగాణ-కంఠేశ్వర్

బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి నగర అధ్యక్షులుగా అజయ్‌ను బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ నియమించారు. ఈ మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్‌లోగల కార్యాలయంలో జరిగిన సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ..తెలంగాణలో 93శాతం ఉన్న బహుజన ప్రజలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడిన బహుజన లెఫ్ట్ పార్టీ కుల, వర్గ సంఘాల నిర్మాణం ద్వారా ఎవరి జనాభా ఎంతో వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కాలనే సామాజిక న్యాయ పోరాట సైద్ధాంతిక పునాదులపై పార్టీ నిర్మాణమైందన్నారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బిఎల్ పి జిల్లా కన్వీనర్ కె.మధు, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, బిఎల్‌పి నగర నాయకులు టి.రాజు, సహదేవ్, బిఎల్ టియు నగర అధ్యక్షులు టి.రాజు, ఎస్.హరిష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదవాలి

కేజీబివి పాఠశాల సందర్శించిన డీఇఓ



కేజీబీవీని పరిశీలిస్తున్న డీఈవో దుర్గాప్రసాద్

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎన్‌వి. దుర్గాప్రసాద్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి పరీక్షలపై ఆరాతీశారు. కళాశాల తరగతి గదులను పరిశీలించి, ఇంటర్ పరీక్షల సన్నద్ధతపై అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు రెండు నెలలు మాత్రమే సమయం ఉందని, ప్రణాళిక బద్ధంగా చదవాలని, అర్థం కాని అంశాలను ఉపాధ్యాయులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశమై 10వ, ఇంటర్ పరీక్షలపై స్పెషల్ టెస్టు నిర్వహించి, 100శాతం ఉత్తర్ణత సాధించే విధంగా చర్యల పకడ్బందీగా ముల్యాంకనం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవి ప్రత్యేకాధికారి ప్రగతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు ఎంపీటీసీలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్ ఎంపిటిసి, యానంపల్లి ఎంపిటిసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు.చేరిన వారిని ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కంచేట్టి గంగాధర్, సినియర్ నాయకులు డాక్టర్ శాదుల్లా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జిల్లా విద్యార్థుల ప్రతిభ.. పలు పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈనెల 10 నుండి 16 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని బికినీర్‌లో జరగనున్న 67వ స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు మండలంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడాకారులు బిందు, సుహాసశ్రీ జాతీయ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ గోదావరి శుక్రవారం తెలిపారు. నిర్మల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరుపున పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు అభినందన కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కోపురి సంగీతరావు, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, పాఠశాల సీనియర్ వైస్ ప్రిన్సిపల్ దీప్తి వాణి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వనిత, వ్యాయామ ఉపాధ్యాయులు నల్లూరి లత, మౌనిక పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు గంగా జమున ఎంపిక

డిసెంబర్ 21 నుండి 23 వరకు నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్టాఫ్ బాల్ అండర్-17 పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిట్టపల్లి క్రీడాకారిణి గంగా జమున జిల్లా జట్టు తరపు పాల్గొని జట్టు బంగారు పతకం సాధించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈనెల 10 నుండి 15 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని బికినీర్‌లో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గంగా జమునను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సంగీతరావు పాల్గొని మాట్లాడుతూ రాజస్థాన్‌లో జరిగే జాతీయ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తెలు గణేష్, ఎంపీటీసీ బాలగంగాధర్, ఎస్ఎంసి చైర్మన్ మాస్ పెద్ది శ్రీనివాస్, విడిసి చైర్మన్ గోపు రాజేశ్వర్, పిఆర్‌టియు మండల కార్యదర్శి నరేష్ చంద్రం, పిఆర్టియు జిల్లా నాయకులు దయాల్ సింగ్, ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు మర్కంటి గంగా మోహన్ పాల్గొన్నారు.



డిచ్‌పల్లి : గంగాజమునను అభినందిస్తున్న సర్పంచ్, స్కూల్‌గేమ్స్ కార్యదర్శి



డిచ్‌పల్లి : క్రీడాకారులను అభినందిస్తున్న సంగీతరావు, ప్రిన్సిపాల్

బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-కంఠేశ్వర్

సికింద్రాబాద్ జిల్లా హిందుస్థాన్ ఏరోనాటికల్ గ్రౌండ్స్ బాలానగర్ నందు నిర్వహించిన 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్టుకు సన్నద్ధత శిబిరానికి ఎంపిక చేయడం జరిగింది. వీరికి ఈనెల 2 నుండి 5 వరకు హైదరాబాదులోని ఏఎస్ రావునగర్, మారుతి బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్స్‌లో శిక్షణ శిబిరం నిర్వహించి ప్రతిభ కలిగిన క్రీడాకారులను తెలంగాణ జట్టుకు ఎంపిక చేయడం జరిగింది. ఇందులో నిజామాబాద్ జిల్లా క్రీడాకారిని కే. మానస తెలంగాణ జట్టుకు ఎంపికైంది. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 06వ తేదీ నుండి 11వ తేదీ వరకు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగే 69వ జాతీయస్థాయి సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. జిల్లా క్రీడాకారిని ఎంపిక కావటం పట్ల జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్,వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, సలహాదారులు ఎన్వి హనుమంత్ రెడ్డి,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్ రెడ్డి, మల్లేష్ గౌడ్ ఉపాధ్యక్షులు కిషన్, కిషోర్,రంజిత్,రాజ్ కుమార్ కోశాధికారి రాజేశ్వర్, కృష్ణమూర్తి సంఘ సభ్యులు అభినందించారు.



అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ఇంగ్లీష్ ముఖ్యం

- ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి

అంతర్జాతీయ స్థాయిలో రాణించుటకు ఆంగ్లం అత్యవసరం అని ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఐఐటీ నీట్ ఒలంపియాడ్ జిల్లాస్థాయి పరీక్ష పట్టణ శివారులోని గాంధీ నగర్‌లోగల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జిల్లాస్థాయి ఐఐటి నీట్ ఒలంపియాడ్ పరీక్షల్లో రాణించిన విద్యార్థులకు శుక్రవారం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి ఐఐటి నీట్ ఒలంపియాడ్ ఫౌండేషన్ కోర్సులు అవసరమని అన్నారు. పాఠశాల స్థాయిలో ఫౌండేషన్ కోర్సులకు శిక్షణ పొందితే ఉన్నత విద్యలో నిర్వహించబోయే ప్రవేశ పరీక్షల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాణించగలరని ఆయన అన్నారు. అంతర్జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించుటకు విద్యార్థులు ఆంగ్లం పై పట్టు సాధించాలని ఆయన అన్నారు. పాఠశాల స్థాయి నుంచే ఇలాంటి పరీక్షలకు శిక్షణ పొంది భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. నవంబర్ నెల 23 నాడు ఎస్‌కేకే ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ సంస్థ నిర్వహించిన ఐఐటి నీట్ ఒలంపియాడ్ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు ఆయన అందజేశారు. జిల్లాస్థాయి ఐఐటి ఫౌండేషన్ పరీక్షలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు శ్రీనిత్య, శ్రీ చరణ్, సంజన, రిషిత్, సాయి చందన, విష్ణు ప్రియ, ఆశ్రిత్, సాత్విక్ రెడ్డి, శ్రీనిధి, శ్రీవల్లి, మరియు ఒలంపియాడ్ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులు శ్రీనిధి, ఛాన్వి, నిహాల్, భార్గవ్, నేహా, రిషిక రెడ్డీ, అద్వైత్, అనిరుద్, హర్షిత్‌ను సర్టిఫికెట్, మెమోంటోలతో అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మానస గణేష్, పాలనాధికారిని పద్మ, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు. విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డిలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలి

- రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం(పి) మోట్టడి రెడ్డి సంఘంలో శుక్రవారం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం మండల మాజీ అధ్యక్షుడు ఈగ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. రెడ్డిల కోసం రాష్ట్రంలో 100 కోట్ల రూపాయలతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుపేద రెడ్డిలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రానికి ఒక రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేయాలని రెడ్డి కులస్తులలో కూడా చాలామంది నిరుపేదలు ఉన్నారని పేరుకే రెడ్డి అని చెప్పుకోవడం తప్ప వాళ్ళ ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొందరగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన తెలిపారు. రెడ్డి కులస్తులలో చాలామంది ఎమ్మెల్యేలుగా ఉన్నారని. వారందరూ రెడ్డీ సంఘం కొరకు సహాయ సహకారాలు అందించాలని, రెడ్డి అంటేనే పదిమందికి సహాయ సహకారాలు అందించే వారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విక్రమ్ రెడ్డి, చామకూర మధుసూదన్ రెడ్డి, ఈగ శ్రీనివాస్ రెడ్డి, ఈగ సుధాకర్ రెడ్డి, ఈగ గోపాల్ రెడ్డి, గంగిరెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు

మేరా యువభారత్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మేరా యువ భారత్ కార్యక్రమం ప్రత్యేకంగా ఈ దేశంలోని 15 ఏళ్ల నుంచి 29 ఏళ్ల వయసు మధ్యగల యువతి యువకుల కోసం రూపొందించబడిందని జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్ కోరారు. ఈ పోర్టల్‌లో ప్రతి యువతి యువకుడు తమ వివరాలను పూర్తిగా నమోదు చేయడంవల్ల కేంద్ర ప్రభుత్వం పథకాలు, కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రత్యేకంగా రూపొందిస్తున్న కార్యక్రమాలు, ఇంకా అనేక ఇతర విద్యా విషయ సంబంధమైన కార్యక్రమాలు సలహాలు సూచనలకు ఇది వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఇందులో రిజిస్టర్ చేసుకున్న యువతీ, యువకులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల వివరాల నుంచి మొదలుకొని అన్ని రకాల విద్యా విషయ సంబంధమైన సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసే విషయాలను నేర్చుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు వివరాలు పొందుపరచబడతాయని, రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ఎంతో సులువుగా ప్రభుత్వంతో అనుసంధానమై ఉండవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ లింకును నొక్కిన తర్వాత తమ పూర్తి వివరాలను నమోదు చేసి చివర్లో ఎస్‌వైకెఎస్ అని నొక్కడం ద్వారా తమ నమోదు పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని యువతకు చేరే దాకా ఎక్కువ మందికి పంపాలని అన్ని కళాశాల యాజమాన్యాలను విద్యార్థులను ఉపాధ్యాయులను అధ్యాపకులను ప్రత్యేకంగా కోరారు. ఈ నమోదులో ముఖ్యంగా యువజన సంఘాలు తమ వంతు బాధ్యత పోషించి జిల్లాలో ఉన్న అందరూ యువతీ యువకులను నమోదు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర రాష్ట్రస్థాయిలో ఉపన్యాస పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకుగాను ముందుగా జిల్లా స్థాయిలో ఉపన్యాస పోటీలను నిర్వహించి జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపనట్లు జిల్లా స్థాయిలో ఉపన్యాస పోటీ ఈనెల 8న మధ్యాహ్నం రెండు గంటలకు సుభాష్ నగర్‌లోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉపన్యాస పోటీలో 15 సంవత్సరాల నుంచి 29 సంవత్సరాలు గల యువతి యువకులకు మాత్రమే ఈ పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. 'నా భారతం వికసిత భారతం 2047 నాటికి" అనే అంశం మీద మాత్రమే ఉపన్యసించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలో ప్రథమ బహుమతిగా లక్ష రూపాయల నగదు బహుమతిని ద్వితీయ బహుమతిగా 50వేలు, తృతీయ బహుమతిగా ఇద్దరికీ 25 వేల రూపాయల చొప్పున అందించనున్నట్లు తెలిపారు. కావున జిల్లాస్థాయి పోటీల కోసం ఈనెల 7న సాయంత్రం ఐదు గంటలలోపు నెహ్రూ యువ కేంద్రం కార్యాలయ సెల్ నెంబర్ 9100435410కు వాట్సాప్ ద్వారా తమ పేర్లు వివరాలను పంపించి పోటీ కోసం నమోదు చేసుకోవాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT: NIZAMABAD

O.S No. 454 OF 2022

Between:

ICICI BANK LIMITED
...Plaintiff

AND

Navatha Karthik
...Defendant

To
Navatha Karthik
S/o Navatha Satyanarayana,
Aged: 42 yrs, Occ: Business
R/OH No 6-9-26,
Namdev Wada,
Near Mamatha Bangle Store
Nizamabad-503002,
....Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **24-01-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B.PRAVEEN KUMAR, Advocate
Office at 105, Plot 31,
Hanmanth Reddy Complex,
ChittareddyColony, Tadbund
XRoad, Secunderabad-09

స్నేహ సొసైటీలో దంత వైద్య శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్



వైద్యశిబిరంలో పాల్గొన్న మేఘన దంతవైద్యశాల డాక్టర్లు

నగరంలోని మారుతీ నగర్‌లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్స్ దివ్యాంగుల పాఠశాలలో మేఘన దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత పరీక్ష శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ రత్నాదిత్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మేఘన దంత వైద్యశాల పీడియాట్రిక్ ప్రీవింటివ్ డెంటిస్ట్రీ విభాగం దివ్యాంగ బాలలకు ముఖ్యంగా అంధ విద్యార్థులకు దంత ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. స్నేహ సొసైటీ అంధుల పాఠశాలలో విద్యనభ్యసించే 70మంది అంధ విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు పంపిణీ చేస్తున్నామని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ద్వారా విద్యార్థులందరికి బ్రెషులు, పేస్టులు అందిస్తున్నామని తెలిపారు. తాము నిర్వహించిన వైద్య శిబిరంలో కొంతమందికి దంతపరమైన సమస్యలు ఉన్నాయని వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని తెలిపారు ఈ శిబిరానికి అవసరమైన అవగాహనను బ్రెయిలీ లిపిలో ముద్రించి అందరికి దంత రక్షణ అవగాహన కలగడానికి బ్రెయిలీ మెటీరియల్ ను పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు సిహెచ్ అనూష, డాక్టర్ కవిత, డాక్టర్ నికిత, డాక్టర్ అరవింద్, స్నేహ సొసైటీ కార్యదర్శి యస్. సిద్ధయ్య, ప్రిన్సిపాల్ యస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, మానసిక వికలాంగ విద్యార్థులు. అంధ విద్యారులు, సిబ్బంది

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంధుల కోసం ప్రత్యేకంగా లిపిని తయారుచేసిన లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని స్నేహ సొసైటీలో అంధుల మధ్య శుక్రవారం రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బస్సా ఆంజనేయులు కేక్ కట్ చేశారు. వారితో మేమున్నామనీ అన్నారు. వారికి సిద్ధయ్య, జ్యోతి చేస్తున్న సేవ వెలకట్టలేనిది అన్నారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ సిద్ధయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపె రవీందర్, శ్రీశైలం చైర్మన్ నిజాంబాద్ డివిజన్, ఇసి మెంబర్ టౌన్ బాబా శ్రీనివాస్, కార్యదర్శి అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్, సభ్యులు

ఎమ్మెల్యేను కలిసిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్



నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌ను సదాశివనగర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భానుమతి, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ఫలితాల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని హామీనిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలను సైతం పరిష్కరిస్తానన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
శనివారం | జనవరి 06, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో పలువురు చేరిక



నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు సమక్షంలో డోంగ్లి మండలంలోని మోగా గ్రామ ఎంపీటీసీ గంగామణి కుమారుడు నారాయణ, ఆ గ్రామ ఉపసర్పంచ్ నాగనాథ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీలో చేరికతో ఈ నెల 18న జరిగే అవిశ్వాసానికి మరింతగా బలం చేకూరింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ జైపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దీన్‌దయాల్, మొగ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- అధికారులు, ప్రజాప్రతినిధులు
- కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-విలేకరుల బృందం

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందులో భాగంగానే దరఖాస్తులను స్వీకరిస్తుందని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. శుక్రవారం జిల్లావ్యాప్తంగా ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. అలాగే ఉన్నతాధికారులు దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని అభయహస్తం గ్యారంటీ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం అధికారులు పలు గ్రామాలలో నిర్వహించారు. వివరాలకై తెలంగాణ రాష్టంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాన్ని అమలు చేసేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా జగనపల్లి, కుబ్యానాయక్ తాండాలలో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి భారీగా దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాణి, ఎంపీవో సురేకాంత్, పంచాయతీ సెక్రెటరీ శివాజీ, సర్పంచ్ నానక్‌సింగ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పిట్లం : మండలంలోని బొల్లక్‌పల్లి, గౌరారం గ్రామాలలో ప్రజాపాలన కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తంలోని 6 గ్యారెంటీ పథకాలకు పెద్దఎత్తున ప్రజలు దరఖాస్తులు చేసుకోగా అధికారులు వాటిని స్వీకరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీల ఆవరణలో ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదికన కౌంటర్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎంపీఓ బ్రహ్మం, పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



నాగిరెడ్డిపేట్‌లో దరఖాస్తుల స్వీకరణ

మూడు గ్రామాల్లో ప్రజా పాలన ప్రారంభం..

నాగిరెడ్డిపేట్ : మండలంలోని పోచారం, జాప్తి జాన్కంపల్లి, మాటూర్ గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన వారందరూ ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆరు గ్యారంటీలతో పాటు ఇతర ఏమైనా సమస్యలుంటే ప్రజా పాలనలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తెల్ల కాగితంపై సమస్యలు రాసి ఇస్తే సరిపోతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ రాజ్‌దాస్, సర్పంచ్‌లు విజితారెడ్డి, సాయిలు, కృష్ణారెడ్డితో పాటు ఎంపిటిసి లావణ్య పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అభయహస్తం ఫారాలను ప్రతి ఒక్కరూ నింపి ఇవ్వాలి..

జుక్కల్ : అభయహస్తం దరఖాస్తు ఫారాలను ప్రతి ఒక్కరూ నింపి ఇవ్వాలని జుక్కల్ ఎంపిడివో నరేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పడంపల్లి, నాగల్‌గావ్, చండేగాం, కంఠాలీ గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు పలు సూచనలు చేశారు. దరఖాస్తుదారులు రాకున్నా. వారి కుటుంబ సభ్యులు ఎవరైనా వచ్చి అధికారులకు అందజేసి రిసిప్ట్ తీసుకోవాలని, దరఖాస్తు ఫారాలు సరిచూసుకొని రేషన్ కార్డు, అధార్‌కార్డు జిరాక్స్‌లను నింపి ఇవ్వాలని అన్నారు. అనుమానాలుంటే కేంద్రాల వద్ద అధికారులు నివృతి చేస్తారని సూచించారు. ఆరుగ్యారంటీలకు సంబంధించి దరఖాస్తులో పేర్కొన్న వాటిని అందించినప్పుడే ప్రభుత్వం తదుపరి నిర్ణయాలుంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పడంపల్లి సర్పంచ్ గణేష్ పటేల్, నాగల్‌గావ్ సర్పంచ్ కపిల్ పటేల్, చండేగావ్ సర్పంచ్ షిండే అనితా పటేల్, కంఠాలీ సర్పంచ్ ఇనామ్ దార్ శాంతాబాయి, జీపీ సెక్రెటరీలు భరద్వాజ్, హరీష్, సతీష్, అశోక్‌గౌడ్, రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ ఆర్డీవో రాజా గౌడ్..

రెంజల్ : మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ పరిశీలించారు. ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ రామచందర్, ఎంపీడీవో శంకర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ వినాయక్ తదితరులున్నారు.

కందకుర్తిలో ప్రజాపాలన దరఖాస్తులు అందజేత..

రెంజల్ : మండలంలోని కందకుర్తి గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తులను స్థానిక నాయకులు, యువత, కారోబార్ సాజిత్‌కు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు అజ్మత్ బేగ్, ఖలీద్ బేగ్, సిరాజ్ బేగ్, అన్వార్ బేగ్, నూతన దరఖాస్తులను అందజేశారు.

ఘనంగా ఆరట్టు మహోత్సవం



ఆరట్టు మహోత్సవంలో పాల్గొన్న అయ్యప్పస్వాములు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆరట్టు మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప సన్నిదానం నుంచి ప్రారంభమైన మహోత్సవం అయ్యప్ప ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా అయ్యప్ప స్వామియే శరణమయ్యప్ప అనే పాటలతో ఊరేగింపు కొనసాగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అయ్యప్ప ఊరేగింపులో అయ్యప్ప మాల ధరించిన స్వాములతోపాటు అయ్యప్ప భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి కమిటీ సభ్యులు చంద్రమౌళి, గురుస్వామి, రవిగౌడ్, రాజిరెడ్డి, పోతన్‌గౌడ్, రామకృష్ణ, సిద్ధగౌడ్, కృష్ణంరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్టియు టిఎస్ శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీ రామారావు, మండల నోడల్ అధికారి సాయిలు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీరామారావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పట్ల పిఆర్‌టియు (టీఎస్) ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు. మండల నోడల్ అధికారి శ్రీ సాయిలు మాట్లాడుతూ.. పిఆర్‌టియు క్యాలెండర్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. మండలాధ్యక్షుడు అభిమన్యు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ఎడపల్లి మండల శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరసింహరెడ్డి, ఎడపల్లి మండల ప్రధాన కార్యదర్శి బి.శంకర్, తుఫ్రాన్ గోవర్ధన్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రవేశాలకు నేడు ముగియనున్న గడువు

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం నిరుపేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశాలు కల్పించుటకు గత డిసెంబర్ మాసంలో నోటిఫికేషన్ విడుదల చేసింది. విద్యార్థులకు 4వ తరగతిలో ప్రవేశం కల్పించి ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు ఉచిత విద్య బోధన కల్పించే ఏర్పాట్లు చేస్తుంది. డిసెంబర్ 18వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవడానికి చివరి తేదీగా నిర్ణయించింది. దాంతో నేడు శనివారం చివరి తేదీ కావడంతో విద్యార్థులు ఆన్లైన్ సెంటర్లో వంద రూపాయలు చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని గురుకుల పాఠశాలల అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఐదవ తరగతి పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోవాలని బోధన్ బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి లక్షన్నర, పట్టణ ప్రాంత విద్యార్థుల సంవత్సరాదాయం రెండులక్షలకు మించి ఉండరాదని తెలిపారు. 9 నుంచి 13 సంవత్సరాల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి. అలాగే ఓసి, బీసీ విద్యార్థులకు 9 నుంచి 11 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని ప్రభుత్వం నిర్ణయచింది. విద్యార్థుల ప్రతిభ, స్థానికత, విద్యాసంస్థల రిజర్వేషన్ ఆధారంగా ప్రవేశాలు జరుగుతాయి. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 11వ తేదీన ప్రవేశ పరక్ష నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు తెలిపారు.

అయోధ్య సీతారాముల అక్షంతల శోభాయాత్ర

నవతెలంగాణ-రెంజల్/మద్నూర్/రామారెడ్డి



రామారెడ్డిలో అయోధ్య అక్షింతలు అందజేత

మండలంలోని కందకుర్తి, సాటాపూర్ గ్రామాలలో అయోధ్య సీతారాముల పూజిత అక్షింతల శోభాయాత్రను రామ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన వీధులగుండా శోభయాత్ర నిర్వహించి రాములవారి ఆలయంలో పూజిత అక్షంతలు ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు, పెద్దలు, స్థానిక యువత, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

రామారెడ్డి : మండల కేంద్రంలో శుక్రవారం అయోధ్య శ్రీరామ జన్మభూమి అక్షంతలను ఇంటింటికి పంపిణీ చేశారు. 108 రోజులు పూజించిన అక్షంతలను, మహిళలు హారతులతో స్వాగతం పలుకుగా, భక్తులు ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దండ బోయిన సంజీవ్, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మద్నూర్ : మండల కేంద్రంలో దాదాపు నాలుగు వేల కుటుంబాలకు అయోధ్య శ్రీరాముని అక్షంతలు అందించే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. కులమతాలకతీతంగా అక్షింతలను ప్రతి ఇంటికీ పంచిపెట్టారు. ఇదిలా ఉండగా.. జనవరి 22న మండల కేంద్రంలోని రథం గల్లీలో గల శ్రీరాముని ఆలయంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టేందుకు గల్లీ ప్రజలు ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు.

విహారయాత్రలో సజ్జన్‌పల్లి విద్యార్థులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల సజ్జన్‌పల్లి విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రలో భాగంగా శుక్రవారం పాఠశాల సమీపంలో ఉన్న గట్లల్ల పోచమ్మ గుడి అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామోదర్ మాట్లాడుతూ.. విద్యార్థులు గుడిని, అడవులను పరిశీలించి పలు విషయాలను అవగాహన చేసుకున్నారు. అనంతరం ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. విద్యార్థులు ఆద్యంతం ఎంతో ఆసక్తితో గడిపారు. పాఠశాలలో పనిచేస్తున్న పద్మ ఉపాధ్యాయురాలు జన్మదినం సందర్భంగా ఆమె స్వచ్ఛందంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 1, 2 తరగతులు చెందిన విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. 8 చెందిన విద్యార్థులకు పెన్సిళ్లను అందజేశారు. పిల్లలతో పుట్టిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బస్సీ, పద్మ జాకిర్, కవిత, సంగమేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

దుమ్ము ధూళితో ఆగమాగం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణ సమీపంలో నుంచి సాలూర చెక్‌పోస్ట్ వరకు నూతనంగా బైపాస్ రహదారి పనులు కొనసాగుతున్నాయి. సంబంధిత కాంట్రాక్టర్ పనులలో భాగంగా కంకర వేసి పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా కంకర వేసిన డస్ట్ నుంచి వాహనాల రాకపోకలతో దుమ్ము ధూళి ఎగిసిపడడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

రహదారి నిర్మాణం చేస్తున్నప్పుడు నీటితో ఎప్పటికప్పుడు క్యూరింగ్ పనులు చేయవలసి ఉంటుంది. కానీ గత నాలుగు రోజులు క్యూరింగ్ పనులు చేపట్టి ప్రస్తుతం ఎలాంటి క్యూరింగ్ పనులు నిలిపివేయడంతో రహదారిపై ప్రయాణించే వారు దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నారు. ఈ బైపాస్ రహదారి పనులు నెలలు తరబడి కొనసాగుతున్నాయి. బైపాస్ పరంలో రహదారిని దుమ్ముధూళితో ఇబ్బందులు కలగకుండా ప్రతిరోజు వాటర్ క్యూరింగ్ చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



సాలూర వద్ద అంతరాష్ట్ర రహదారిపై వాహనం వెళ్తుండటంతో చెలరేగుతున్న దుమ్ము

ఉన్నతి లక్ష్యాలను సాధిద్దాం

నవతెలంగాణ-నిజాంసాగర్

ఉన్నతి లక్ష్యాలను సాధిద్దామని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్.రామచందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని జిహెచ్ఎస్ నిజాంసాగర్ పాఠశాలలో ప్రాథమికోన్నత పాఠశాలలో స్థాయి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోధనలో ఉన్నతి లక్ష్యాలను చేరుకోవాలని, జీవశాస్త్రం బోధనలో మెలకువలు పాటించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు సమయాన్ని అనుసరించి విద్యా బోధన చేయాలని తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకమైన బోధనలను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో లైబ్రరీ పిరియడ్‌ను ఏర్పాటు చేసి వారికి పట్టణ పుస్తక సమీక్షలు చేయించాలని, అదేవిధంగా టైం టేబుల్‌లో తప్పనిసరిగా లైబ్రరీ పిరియడ్‌ను పొందపరచాలని ఆయన సూచించారు. పిల్లలకు అందుబాటులో ఉన్న పుస్తకాలను, మ్యాగజిన్‌లను, న్యూస్ పేపర్లను కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఉపయోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయులు పిరియడ్ ప్లాన్ జనవరి నెలకు సంబంధించిన సిలబస్ పొందుపరచుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు సొంతంగా బోధనోపకరణాలను తయారు చేయాలని అన్నారు. అదేవిధంగా పరీక్ష పత్రాలను తయారు చేసుకొని ఉపాధ్యాయులు పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు. ఉన్నతికి సంబంధించిన లక్ష్యాలను పాఠశాలల వారీగా ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల వారీగా ఉపాధ్యాయులను సమీక్షించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల నోడల్ అధికారి అమర్‌సింగ్ మాట్లాడుతూ.. సీగ్రేడ్ విద్యార్థుల కొరకు తీసుకుంటున్న ప్రణాళికలను తయారు చేసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా సైన్స్ ల్యాబ్‌లకు సంబంధించిన లైబ్రరీ పిరియడ్లను ఏర్పాటు చేయాలని తెలియపరిచారు. పాఠశాలలో ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్‌కు సంబంధించిన అంశాన్ని తప్పనిసరిగా పాఠశాలలో నిర్వహించాలని తెలియజేశారు. ఉన్నతి అభివృద్ధి చేయాలని విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఉన్నతి పుస్తకాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని అన్నారు. ఉపాధ్యాయులు అనునిత్యం ముందు వరుసలో నిల్చుని తమ విద్యార్థులు తనకంటే ఉన్నత స్థానంలో ఉంచాలనే ఉద్దేశంతో పరితపించి విద్యాబోధన చేయాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు తయారుచేసిన యాక్టివిటీలను అందరూ ఉపాధ్యాయులు షేర్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వచ్చేనెల సమావేశాలకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాదిరి పాఠ్యప్రణాళికలను బోధించారు. ఈ సమావేశానికి జీవశాస్త్ర ఉపాధ్యాయులు రాములు నిర్వహించగా నిజాంసాగర్, పిట్లం, పెద్దకొడప్‌గల్ మండలాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు, సిఆర్పిలు, బి.శ్రీధర్‌కుమార్, పి.నరసింహులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు

మొక్కలు నాటుడు.. చెట్లు నరుకుడు

నవతెలంగాణ-బోధన్

గత ప్రభుత్వం హయాంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా రహదారుల వెంట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆనాడు నాటిన మొక్కలు నేడు పెరిగి వృక్షాలుగా మారుతున్నాయి. వృక్షాలుగా మారడంతో పాటు పాదచారులకు సేద తీరేలా ఉపయోగపడుతున్నాయి. కానీ నేడు పెరిగిన వృక్షాలే కరెంటు తీగలకు అడ్డం అంటూ పంచాయతీ పాలకులే నరికివేస్తున్నారు. దాంతో ప్రజలు గ్రామపంచాయతీల తీరుపై విమర్శిస్తున్నారు. గతంలో ప్రభుత్వం విధించిన లక్ష్యం కొరకు ముందు చూపు లేకుండా మొక్కలు నాటారని, ఇప్పుడు కరెంట్ తీగలకు అడ్డొస్తున్నాయని నరికి వేయడం ఏమిటని పలువురు అంటున్నారు. ఒక మొక్క నాటితే అది పెరగడానికి సంవత్సరాల కొద్ది సమయం పడుతుంది. ఇలా ఎదిగిన మొక్కను నిర్దాక్షిణ్యంగా నరికి వేస్తుంటే జనం జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఎదిగిన చెట్లను నరికి వేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని ఓ గ్రామ పంచాయతీ పరిధిలో రహదారి వెంట పెరిగిన చెట్లను కరెంట్ తీగలకు అడ్డు వస్తున్నాయని చెట్లను నరుకుతున్న దృశ్యం నవతెలంగాణ కంటబడింది.



పెరిగిన వాటిని నరికేస్తున్న సిబ్బంది

పెద్దగుల్లా హెల్త్ సబ్ సెంటర్‌ను సందర్శించిన జాతీయ వైద్యబృందం



హెల్త్‌సబ్‌సెంటర్ వద్ద జాతీయ వైద్యబృందం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పెద్దగుల్లా గ్రామంలోని హెల్త్ సబ్‌సెంటర్‌ను జాతీయ నాణ్యత ప్రమాణాల నిర్ధారణ బృందం శుక్రవారం సందర్శించింది. తల్లి పిల్లల సేవలు, నవజాత శిశువు సంరక్షణ, యపవ క్లినిక్ సేవలు, కుటుంబ సంక్షేమం, కుటుంబ నియంత్రణ, సంక్రమణ, అసంక్రమణ వ్యాధులు, ప్రథమ చికిత్స, రెఫరల్ సేవలు, జాతీయ కార్యక్రమాలపై గల రికార్డులను పరిశీలిస్తూ, సమీక్షను నిర్వహిస్తూ లోతుగా పలు అంశాలను, అనుమానాలను నివృతి చేస్తూ పరిశీలించారు. కార్యక్రమంలో జాతీయ గుర్తింపు బృందం డా.కుమార్, డా.సయ్యద్ ఫరిదోద్దిన్, జిల్లా వైద్యాధికారి, ఉపవైద్యాధికారి శిరీష, డీపీవో పద్మజ, నాణ్యత జిల్లా మేనేజర్ జహేరా, ఆరోగ్యబోధకుడు దస్తీరాం, గ్రామ సర్పంచ్ రుక్మీనిబాయి విఠల్ పటేల్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి అజ్మల్ ఖాన్, అధ్యా పకులు పద్మాజివాడి ఎక్స్‌రోడ్డు వద్ద ఎల్లారెడ్డి నియోజ కవర్గ శాసనసభ్యులు కే మదన్మోహన్ రావును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రతాప్ కిరణ్, మల్లయ్య, ఇష్రత్, చంద్రశేఖర్, అనంత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరఫీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పిట్లం



ఫిజియోథెరఫీ నిర్వహిస్తున్న డాక్టర్ విశాలక్షి

ఫిజియోథెరపీ ఉచిత క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విశాలాక్షి అన్నారు. మండల కేంద్రంలోని భవిత సెంటర్లో విద్యను అభ్యసిస్తున్న 9 మంది వికలాంగుల విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వికలాంగుల విద్యార్థులకు తల్లిదండ్రులు వారి ఇంటి వద్ద వ్యాయామంతో పాటు చిన్న చిన్న ఆసనాలు చేయించి వారి భవిష్యత్‌కు బంగారు బాట వేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమల్ కిషోర్, సిబ్బంది గంగాధర్ పాల్గొన్నారు.

యశో బుద్ధ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మండలంలోని అర్గుల్ గ్రామంలో యశోద బుద్ధ క్యాలెండర్‌ను మండల బహుజనవాదులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బహుజన వాది విజయ్ మాట్లాడుతూ బహుజన వాదులు ఐకమత్యంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మండల బహుజనవాదులు తలరి భరత్, విజయ్, అర్గుల్ గ్రామ బహుజనవాదులు పాల్గొన్నారు.

పూసల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్



మండలంలోని అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే ఇంటి వద్ద పెర్కిట్ పూసల సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శ, కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని శుక్రవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొదిల కిషన్ మాట్లాడుతూ పూసల సంఘ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు. తప్పనిసరిగా సంఘభవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. నియోజవర్గంలోని అన్ని కుల సంఘాలకు ఎంత మేరకు నిధుల విడుదల అవుతాయో అంత సహాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు మదినేని చిన్నయ్య, ప్రధాన కార్యదర్శి, సుంకరి గంగా మోహన్, ఉపాధ్యక్షులు, చెరుకు కిషోర్, కోశాధికారి, చేని సుదర్శన్, కార్యదర్శి దుర్గాప్రసాద్, మాజీ అధ్యక్షులు మదినేని నరేష్, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లాలి

- డిఐఈఓ రఘురాజ్

నవతెలంగాణ-భీంగల్


మాట్లాడుతున్న డీఐఈవో

విద్యార్థులు చదువులో రాణించేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని డిఐఈఓ రఘురాజ్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని తరగతుల విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ముందున్న పరీక్షల నిమిత్తం ముందుగా ప్రణాళిక బద్ధంగా చదువుకుంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. లక్ష చేదనలో ఒత్తిడిని జయించేందుకు ప్రతి ఉదయం యోగ సాధన చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అనేక ఉపకార- వేతనాలను అందిస్తుందని, కనుక వాటిని అందిపుచ్చుకుని మరింత లాభాలను పొందాలని సూచించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, అధ్యాపక ఇతర సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ అబ్బ చిరంజీవి, అధ్యాపకులు వి.కృష్ణదాస్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం, బియ్యం అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి


ఆర్థికసాయం అందజేస్తున్న ఇమ్మడి గోపి

అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి రూ.10 వేల రూపాయల ఆర్థిక సహయమే కాకుండా 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్ శుక్రవారం అందజేశారు. ఇందల్‌వాయి మండలకేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన మోహమ్మద్ ముస్తాక్ నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సహాయం, బియ్యం అందజేయడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు,మాస్ జిద్ కమిటీ సభ్యులు ఇమ్మడి గోపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జామ మస్జిద్ కమిటీ అధ్యక్షులు అహ్మద్ ఖురేషి, హమీద్, అబ్దుల్ గఫర్, ఫిదా హుస్సేన్, అబ్దుల్ అజీజ్,ఇందల్ వాయి మండల ఆరె కటిక అధ్యక్షుడు కాంటెకర్ సైయ్యజి, గోపిరెడ్డి ఇర్పన్న శ్రీనివాస్, శెట్టి మల్లేష్, యుగంధర్, బాబా, సలిమ్, పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల భిక్ష ముగింపు

నవతెలంగాణ-ఆర్మూర్

అయ్యప్ప సేవాసమితి ఆద్వర్యంలో నవంబర్ 25 నుండి జనవరి 5 వరకు (41)రోజులుగా కొనసాగినా ఉచిత అన్నదాన కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా అయ్యప్ప పూజ కార్యక్రమం నిర్వహించి ఆర్థికంగా, సేవ చేసిన వారిని సత్కరించారు. ఈకార్యక్రమం గురు స్వామి నాగేష్ శర్మ నిత్య పూజలతో 41రోజులు కొనసాగింది. అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు పెంట జలంధర్ గౌరవ సలహా దారులు ఇరుపాజీ జనార్ధన గౌడ్, చేపూర్ ధనంజయ్ ఆధ్వర్యంలో దాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రంలో మసాలా సత్యనారాయణ, మీసాల రాజేశ్వర్, ధనపాల్ శివ, పోల సుధాకర్, మీసాల మహేష్, పుట్టి మురళి, విప్లవ్, గంగాధర్ గౌడ్ అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.


రాష్ట్ర స్థాయి గణిత సెమినార్‌కు ఎంపికైన ఉపాధ్యాయులకు సన్మానం


ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర స్థాయి గణిత సెమినార్‌కు మండలం నుండి ఎంపికైన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ గణిత ఫోరం జిల్లా శాఖ, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా నుండి రాష్ట్ర స్థాయి గణిత సెమినార్‌కు మండలంలోని కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్, ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు సతీష్ రెడ్డి ఎంపికయ్యారు. మండలంలోని చౌట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కమ్మర్ పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల మండలాల గణిత ఉపాధ్యాయుల సంయుక్త సమావేశంలో రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌కు ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా గణిత ఫోరం అధ్యక్షులు కాంతారావు మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి గణిత సెమినార్ కమ్మర్‌పల్లి మండల ఉపాధ్యాయులు ఎంపిక కావడం నిజామాబాద్ జిల్లాకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మండల నోడల్ అధికారి గంగాధర్, హాసకొత్తూర్ ప్రధానోపాధ్యాయులు డి ఎల్ ఎన్ చారి, గణిత ఫోరం ప్రతినిధులు కృష్ణ కుమార్, దేవానంద్, మూడు మండలాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నాలేశ్వర్ పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సర్పంచ్, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ గ్రామంలో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సర్పంచ్ సరీన్ ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరీన్ మాట్లాడుతూ..విద్యార్థులతో సంవత్సరం పాటు చేసిన కార్యక్రమాలతో నిర్మించిన క్యాలెండర్ ఎంతో బాగుందని, విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించే కార్యక్రమాలతో పాటు ప్రోత్సాహక కార్యక్రమాలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు, జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మణ్, ఎంపీటీసీ శ్యామల, ఎస్‌ఎంసి చైర్మన్ సునీత, విడీసీ చైర్మన్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన అందరికీ అభయహస్తం

- కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల నేస్తం
- నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ మాజీ మంత్రి షబ్బీర్ అలీ

నవతెలంగాణ-విలేకరులు


కంఠేశ్వర్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న షబ్బీర్ అలీ


నవీపేట్‌లో..

కంఠేశ్వర్:ప్రజా పాలన అందరికీ అభయహస్తం అని, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు నేస్తం అని నిజామాబాద్ అర్బన్‌లో ఆరు గ్యారంటీ దరఖాస్తు స్వీకరణను పరిశీలించిన మాజీ మంత్రి నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శుక్రవారం ప్రజా పాలనలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, ప్రజల దగ్గరికే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అర్హత ఉన్నవారందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత పాలకుల మాదిరి మా పార్టీలోకి వస్తేనే ఇల్లు, పెన్షన్ ఇస్తామనే అంత దరిద్రపు ఆలోచనలు లేవని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇచ్చే పథకాలు అమలు కాకుండా ఉంటే బాగుండునని బీఆర్‌ఎస్ పగటి కలలు కంటుందని అన్నారు. తొమ్మిదేళ్లలో ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇవ్వని ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదని, పేదలకు పంచిన భూములను గత ప్రభుత్వం లాక్కుందని తెలిపారు. అవసరం అయితే దరఖాస్తుల స్వీకరణను ఇంకా పొడిగిస్తాం.. లేదా నిరంతర ప్రక్రియగా చేస్తామని అన్నారు. నిజామాబాద్ అర్బన్‌లో ఇప్పటివరకు లక్ష దరఖాస్తు ఫారాలు అందించామని తెలిపారు. ఈరోజు వరకు 86వేల దరఖాస్తులు స్వీకరించారని అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు నిజామాబాద్ జిల్లా మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవీపేట్:మండలంలోని అబ్బాపూర్ తండాలో ప్రజా పాలన గ్రామసభను తహసిల్దార్ ధన్వాల్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన దరఖాస్తులను ప్రతి ఒక్కరు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందాలని సూచించారు. శనివారంతో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ముగియనుందని. దరఖాస్తులు చేసుకొని వారు కచ్చితంగా చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు సుమారు 300 దరఖాస్తులు గ్రామంలో స్వీకరించామని, దరఖాస్తులను తప్పులు లేకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణ, ఏపీఎం భూమేశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్ స్వామి, కోలా పీర్ సింగ్, శోభన్, వ్యవసాయ అధికారులు, అంగన్వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

మాక్లూర్:మండలంలోని మాదాపూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులనుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముత్తన్న, ఎంపీడీవో క్రాంతి, మండల వ్యవసాయ శాఖ అధికారిణి పద్మ సర్పంచ్ లక్ష్మి లింగారావు, ఉపసర్పంచ్ శేషు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'అభయ హస్తం' దరఖాస్తుల స్వీకరణ

ముప్కాల్:ఆరు గ్యారెంటీల 'అభయ హస్తం' దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కొనసాగుతున్నట్లు మండల ప్రత్యేకాధికారి ఏడీ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. శనివారం రోజుతో 'అభయ హస్తం' దరఖాస్తుల స్వీకరణ ముగుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలిపే విధివిధానాలపై దరఖాస్తుల ప్రక్రియ తిరిగి మొదలౌతుందని, దరఖాస్తు చేసుకునే వారు, అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. గ్రామాల్లో అధికారుల పర్యవేక్షణలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

డిచ్‌పల్లి:ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నేరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేసి చూపామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని రాంపూర్ సహకార సొసైటీ చైర్మన్ తారచంద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లచ్చమొల్ల దత్తద్రీ అన్నారు. శుక్రవారం మండలంలోని రాంపూర్ (డి) గ్రామ పంచాయతీలో ప్రజా పాలన అభయహస్తం గ్రామ సభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఆరో తేదీ శనివారం వరకు గ్రామసభలు కొనసాగుతాయని, ప్రజలు తమకు కావాల్సిన సంక్షేమ పథకాల దరఖాస్తులను అందజేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ నాయకులు వగ్గర ఉండి ప్రజలకు సహకరించారని పేర్కొన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబం లబ్ధి పొందాలని, గ్రామంలో మిగిలిన వారందరూ శనివారం వరకు దరఖాస్తులను అందజేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేసి చూపామని వివరించారు. ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నేరవేర్చుతమన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి చందర్ నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు, సర్పంచ్ పాపాయి తిరుపతి, ఉప సర్పంచ్ యేంకనోల్ల రమేష్, ఎంపిటిసి సుజాత రవి, యూత్ అద్యక్షులు నర్సగౌడ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మాక్లూర్ :దరఖాస్తులు స్వీకరిస్తున్న జడ్పీ చైర్మన్


ముప్కాల్ మండలంలో..


డిచ్‌పల్లి:దరఖాస్తులు స్వీకరిస్తున్న సొసైటీ చైర్మన్, కాంగ్రెస్‌నాయకులు

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సమస్యలను పరిష్కరించండి
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ద్వారా సీఎంకు వినతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్మికులు

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించినట్లు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షులు దాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జే గంగాధర్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయితీల్లో సుమారుగా 50వేల మంది సిబ్బంది స్వీపర్లుగా, పారిశుద్ధ్య కార్మికులుగా, పంప్ ఆపరేటర్లుగా, ఎలక్ట్రీషియన్లుగా, డ్రైవర్లుగా, కారోబార్లుగా, బిల్ కలెక్టర్లుగా పనిచేస్తున్నారని అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేసిన ప్రభుత్వం పట్టించుకోలేదని, కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి మోసం చేశారని తెలిపారు. రూ.8500 వేతనంతో, బతుకుతున్నామని, కనీస వేతనం, పీఎఫ్, ఆరోగ్య బీమా, గ్రాట్యూటీ, సెలవులు, గుర్తింపు కార్డుల సౌకర్యం లేదని అన్నారు. చనిపోయిన సిబ్బందికి కనీసం అంత్యక్రియల ఖర్చు, ఆర్థిక సహాయం కూడా అందించడంలేదని చెప్పారు.

డిమాండ్లు ఇవే..

గ్రామ పంచాయతీ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలి. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలి.

పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్‌ను రూ.19వేలు వేతనంగా చెల్లించాలి. ఆలోపు జీవో నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19,500 ఇవ్వాలి.

కారోబార్, బిల్‌కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి. ట్రాక్టర్‌డ్రైవర్లకు పంచాయతీలే డ్రైవింగ్ లైసెన్స్‌ఖర్చులు భరించాలి

జీవో నెం.51ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. పాత కేటగిరీలన్నింటినీ యధావిధిగా కొనసాగించాలి.

ప్రమాదంలో చనిపోయిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలి. కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలి. ఇన్సూరెన్స్ పథకాన్ని రూ.5 లక్షలకు పెంచాలి. పీఎఫ్, ఇఎస్‌ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులివ్వాలి.

ఆదాయమున్న పంచాయతీల వేతనాల పెంపునకు అనుమతివ్వాలి. వయస్సుపైబడిన కార్మికులను తొలగిస్తే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగమివ్వాలి.

కొత్తగా నియ మించిన కార్మికుల వేతనాలు పెంచాలి. అవసర ప్రాతిపదికన కొత్తగా నియమించే వారిని గ్రామ పంచాయతీ తీర్మానం, డిపిఓ అనుమతి తరువాత నియమకాలు జరగాలి.

8గంటల పనిదినాన్ని అమలుచేయాలి. వారాంతపు, పండుగ, జాతీయ సెలవు దినాలను అమలు చేయాలి.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. గ్రామ పంచాయతి కార్మికులకు అన్ని కార్మిక చట్టాలను అమలు చేయాలి.

సంవత్సరానికి మూడు జతల యూనిఫార్మ్ సరిపడా చెప్పులు సభ్యులు నూనెలు ఇవ్వాలి. వాటికి నగదు రూపంలో అలవెన్స్‌గా చెల్లించాలి.

పంచాయతీ కార్మికులు దళితులు, మైనార్టీలు, నిరుపేదలు కనుక వారికి డబల్ బెడ్రూమ్ పథకములో ప్రాధాన్యత ఇవ్వాలని, పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్‌లోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

యశోబుద్ధ ఫౌండేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో యశోబుద్ధ ఫౌండేషన్ బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (తెలంగాణ) క్యాలెండర్ ఆవిష్కరణ మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యువజన సంఘ సభ్యులు మాట్లాడుతూ బుద్ధుడి, మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుఫూలే ఆశయాలను, ఆలోచన విధానంలో వారి అడుగు జాడల్లో జీవన శైలి కొనసాగించాలన్నారు. యశోబుద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు కొనసాగుతామని సంఘ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సుంకరి విజయ్, గౌరవ అధ్యక్షుడు పాలెపు నర్సయ్య, కన్వీనర్ నిమ్మ ప్రసాద్, కార్యదర్శి నరేందర్, సన్నీ, దుబ్బాక శ్రీకాంత్, ఎంపీటీసీ మైలారం సుధాకర్, ఉప సర్పంచ్ పాలేపు చిన్న గంగారం, వివిధ గ్రామాల అంబేద్కర్ యూత్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు భూములన్ని ప్రభుత్వ రికార్డులో ఉంటేనే భద్రం

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

ప్రభుత్వ ప్రైవేటు భూములన్ని ప్రభుత్వ రికార్డులో ఉంటేనే భద్రంగా ఉంటాయని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా ప్రభుత్వ భూమి, ప్రైవేట్ భూమి ప్రభుత్వ భాగస్వామ్యం లేకుండా గత ప్రభుత్వం ప్రవేటు సంస్థల పోర్టల్‌లకు అప్ప చెప్పడం జరిగిందన్నారు. రైతాంగం గత ఎన్నో సంవత్సరాలక్రితం భూమి కొనుగోలుచేసి పాత పాసుబుక్కుల్లో భూమి ఉన్నప్పటికీ ధరణి పోరాటం వచ్చిన తర్వాత సాగులో ఉన్న రైతులకు కొత్త పాస్‌బుక్‌లో పేర్లు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలోనే భూ రికార్డు ఉంటేనే ప్రభుత్వ ప్రైవేటు భూ రికార్డులు రైతులవివరాలు ఇతర సమాచారం భద్రంగా ఉంటుందన్నారు. ఎలాంటి అక్రమాలు జరగకుండా ప్రభుత్వ ఆధీనంలోనే భూ రికార్డు ఉండాలని కోరారు. నిజామాబాద్ జిల్లాలో నిజాంషుగర్స్‌కు సంబంధించిన భూములు ధరణి పోర్టల్ వల్ల క్రయవిక్రయాలకు అవకాశం లేకుండా పోయిందన్నారు. భూమి కలిగిన రైతులు వారి వారసుల చదువులకు శుభకార్యాలకు భూమి ఉండి అమ్ముకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని తెలిపారు. ధరణి పోర్టల్‌ను రద్దుచేసి ప్రభుత్వ ఆధీనంలోనే భూ రికార్డులు ఉండే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు వై. ఓమయ్య, కే రాజన్న అనిల్, హనుమాన్లు, దేవేందర్,రమేష్, ఎండి.బాబు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సొసైటీ చైర్మన్ సూరజ్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ పెద్ద బాలరాజు, సొసైటీ డైరెక్టర్లు ,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.